

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం, 7 జూన్ 2025

8 పేజీలు


## క్యూఆర్ కోడ్‌తో జనాభా నిర్వహణపై

# ప్రజాభిప్రాయం

### - ప్రతి కుటుంబం ముఖ్యం -మీ అభిప్రాయం మార్గదర్శనం పోస్టర్ విడుదల



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జనాభా నిర్వహణ విధానంపై ప్రజలను భాగస్వాములను చేసేందుకు ఈనెల 20వ తేదీ వరకు క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ప్రణాళిక శాఖ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రణాళిక శాఖ ప్రచురించిన జనాభా నిర్వహణ విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం గోడపత్రికను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా సమతుల్యత సాధించే దిశలో జూన్ 20లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోవాలని సూచించారు.రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ

- తరువాయి 2లో..

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### - ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లింలకు ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఆనందంగా పండుగ చేసుకోవాలన్నారు.అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ప్రశాంత వాతావరణంలో మెగా డీఎస్సీ నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం డిఎన్ఆర్ కాలేజీలో ఏర్పాటుచేసిన డీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంలో పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారితో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా,ఎంతమంది హాజరయ్యారు,సాంకేతికపరమైన ఇబ్బందులు ఏమీ లేవుకదాఅనిఅడిగి తెలుసుకు న్నారు.మెడికల్ క్యాంపు నందు మందులను పరిశీలించారు. ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే ఫస్ట్ ఎయిడ్ చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి పంపేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన ఐదు పరీక్ష కేంద్రాలు ద్వారా 16 వేల 6 వందల 34 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నెల 6 నుండి 30 వరకు సుమారు 23 రోజులు మూడు షిఫ్ట్ లలో పరీక్షలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపుతో పాటు, త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షాకేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,144 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంలో డిఈఓఇ.నారాయణ,చీఫ్ సూపరింటెండెంట్ తంగిరాల హరి ఆనంద్ ప్రసాద్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్, తదితరులు ఉన్నారు.

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ, సంతోషాలను నింపాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈద్ అల్ అధా సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు. ప్రేమ, కరుణ, త్యాగం, సత్యం,విశ్వాసం,త్యాగం అనే బక్రీద్ సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిస్తూ ముందుకు సాగాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.

## డిసిఎంఎస్ చాగంటికి ఘన స్వాగతం





### - ముత్యాలపల్లిలో స్తంభించిన ట్రాఫిక్

**మొగల్తూరు/నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన అనంతరం మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చాగంటి మురళి కృష్ణకు శుక్రవారంరాత్రి ముత్యాలపల్లిలో అభిమానులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ముత్యాలపల్లిలోని శ్రీ బండి ముత్యాలమ్మ తల్లి ఆలయం దగ్గర చాగంటి కాన్వాయ్ చేరగానే అభిమానులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సిబ్బంది సాంప్రదాయంగా స్వాగతం పలికారు. చాగంటి రాక కోసం పెద్ద ఎత్తున అభిమానులు ముత్యాలపల్లి చేరటంతో ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం కేకు కట్ చేయించారు. ముత్యాలపల్లి, మొగల్తూరు, సీతారాంపురం, రుస్తుం బాధ మీదుగా ర్యాలీ పట్టణంలోకి ప్రవేశించింది. పట్టణంలోని ప్రధానవీధులగుండా కొనసాగిన ర్యాలీ ఆయన స్వగ్రామం లక్ష్మణేశ్వరం చేరుకుంది. ముత్యాలపల్లి ఆలయం దగ్గర రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరిరామరాజు,వీరవాసరం జడ్పిటిసిసభ్యులు గుండా జయప్రకాష్ నాయుడు తదితరులు స్వాగతం పలుకారు. చాగంటికీ పూలమాలలు వేసేందుకు అభిమానులు పోటీపడ్డారు.ర్యాలీ కొనసాగిన జాతీయరహదారి పొడవునాఅభిమానులు స్వాగతం పలికారు.

# ఉపాధ్యాయుడు మార్గదర్శిగా,స్ఫూర్తి దాతగా ఉండాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుడు విద్యార్థితో కేవలం గురువుగానే కాకుండా ఒక మార్గదర్శిగా, స్ఫూర్తి దాతగా ఉండాలని ఫాదర్ ఎరువ జోజి రెడ్డి అన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఈనెల5,6 తారీకులలో కళాశాల అధ్యాపకులకు నిర్వహించిన రెండు రోజుల కార్యశాలలో హైదరాబాదులోని బోస్కో ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ యూత్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఫాదర్ ఎరువ జోజి రెడ్డి పాల్గొని అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రధానంగా నేటి సమాజంలో యువత సామర్థ్యం, బలహీనతలు, పెడదారి పడుతున్నవారికోరికలు,ఆశలు వారిని సక్రమమైన మార్గంలో నడిపించే అధ్యాపకుల బాధ్యతలను గురించి చర్చించారు. ఉపాధ్యాయులు తరగతి గది బయట విద్యార్థులతో స్నేహంగా మెలుగుతూ వారిలో అంతర్గతంగా ఉన్న శక్తిసామర్థ్యాలు, వినయ విధేయతలను బహిర్గత పరచాలన్నారు. అధ్యాపకులు శరవేగంగా మారిపోతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యా బోధనలో కూడా నూతన పద్ధతులను అనుసరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ ఎం సుశీల తోబాటుగా సుమారు 80 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆసక్తికరంగా నిర్వహించిన ఫాదర్ జోజి రెడ్డికి కళాశాల యాజమాన్యం ,అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 9న కలెక్టరేట్ ముందు ఆయిల్ పామ్ రైతుల ధర్నా

### - 50 శాతం దిగుమతి సుంకం పెంచి గిట్టుబాటు ధర కల్పించాలి



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పామాయిల్ పై 10% దిగుమతి సుంకం తగ్గించడంపై ఈనెల 9న ఉదయం 10 గంటలకు ఏలూరు కలెక్టరేట్ ముందు ఆయిల్ పామ్ రైతుల ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు ఆయిల్ పామ్ రైతుల సామూహిక రాయబార కార్యక్రమం చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు.శుక్రవారం సాయంత్రం విజయరాయిలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఆయిల్ పామ్ రైతుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మున్నంగి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.ఆయిల్ పామ్ రైతుల జిల్లా కలెక్టర్ ధర్నా కరపత్రాలను విడుదల చేశారు.ఈ సమావేశంలో కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ముడి పామాయిల్ దిగుమతి సుంకం 10 శాతం తగ్గించి వేయడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 9న ఏలూరు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పూసం రామరెడ్డి, రాపర్ల తేజ కృష్ణ, నీలం శ్రీనివాసరావు, భీమవరపు సాంబిరెడ్డి, ఆళ్ల చంద్రశేఖర్ రెడ్డి, దారి బోయిన రమేష్,ఎం. జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్‌తో జనాభా నిర్వహణపై ప్రజాభిప్రాయం

**మొదటిపేజి తరువాయి**

విధానం(పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదన్నారు. జనాభా నిర్వహణ రూపకల్పనలో ప్రజలను భాస్వాములను చేసేందుకు ముఖ్య ప్రణాళికశాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి 9ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈనెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉందని, అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు, సలహాలు, ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, అశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు, రూపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ సర్వే యువత తమ భవిష్యత్ ను ప్రణాళిక బద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా ఉద్యోగస్తులు తమపని, కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతు అందించడంలో కూడా దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్. వాసుదేవరావు, వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలు, డ్రైన్లు పనులు అత్యంత నాణ్యతతో చేపట్టాలి

### - జల వనరుల శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం





**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాకు మంజూరైన ఇరిగేషన్ ఓఅండ్ఎం పనుల నిర్వహణపై శుక్రవారం జలవనుల శాఖ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని డ్రైన్‌లు, కాలవలలో తూడు తొలగింపు, పూడిక తీత పనులకు, గట్లను పటిష్ట పరిచేందుకు కాలువలకు సంబంధించి రూ.13.66 కోట్లు, డ్రైన్స్‌కు సంబంధించి రూ.12 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేనివిధంగా పనులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. భీమవరంలోని ప్రధాన కాలువలో పేరుకుపోతున్న చెత్తను కనీసం 15రోజులు ఒకసారి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఉప్పుటేరు డ్రెజ్జిగ్ పనులకు రూ.6 కోట్లు, రూ.3 కోట్లు రెండు ప్యాకేజీల కింద మొత్తం రూ.9 కోట్లు మంజూరయ్యాయని టెండర్స్ పిలవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఈఈ కెనాల్స్ పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఈఈ డ్రెయిన్లు సిహెచ్ సత్యనారాయణ, డి.ఈలు కే శ్రీనివాస్, కే ధర్మజ్యోతి, సిహెచ్ వెంకట నారాయణ, డిఎన్‌వివిఎస్ మూర్తి,ఏఈ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు సుధాకర్ ఎన్‌కౌంటర్‌పై విచారణ

### - మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలి : సిపిఎం డిమాండ్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మావోయిస్టు అగ్రనేత సుధాకర్ బూటకపు ఎన్కౌంటర్ పై విచారణ జరిపించాలని, మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకి అప్పగించాలని సిపిఎం జిల్లా కమిటీ తరఫున జిల్లా కార్యదర్శి ఏ రవి శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టు కేంద్ర పార్టీ సభ్యునిగా టెంటు లక్ష్మి నరసింహచలం అలియాస్ సుధాకర్ ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలోని సత్య వోలు గ్రామానికి చెందిన వారిని, ఏలూరులో ఉన్న సర్ సి.ఆర్.ఆర్ కాలేజీలో చదువుకున్నారని ఆయన తెలిపారు. జూన్ 5నచతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ లో ఆపరేషన్ కఘర్ పేరుతో కేంద్ర ప్రభుత్వ దళాలు నిర్వహించిన ఎన్కౌంటర్లో మన జిల్లాకు చెందిన సుధాకర్ మరణించినట్లు ఆయన తెలిపారు. సుధాకర్ మరణంపై విచారణ జరిపించాలని, ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆయనడిమాండ్ చేశారు. సుధాకర్ ఎన్‌కౌంటర్ పైప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించే పద్ధతిలో వ్యవహరిస్తుందని ఆరోపించారు.

# ప్రతిరోజు శారీరక వ్యాయామం ఎంతో అవసరం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ఐసిడిఎస్‌ప్రాజెక్టు జంగారెడ్డి గూడెం పరిధిలో గల మండలంలోని ద్వారక తిరుమల సెక్టార్ వేంపాడు గ్రామం కోడ్ నెంబర్ 73 అంగన్వాడి కేంద్రం నందు కిషోరి వికాసం 2.0 సెషన్ 11 శారీరిక వ్యాయామం,క్రీడలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ టీ మేరీ మాట్లాడుతూ కిషోర బాలికలకు ఈ దశలో శారీరిక వ్యాయామం ఎంతో అవసరం అని,క్రీడలు కేవలం శరీరానికి మాత్రమే వ్యాయామం కాదని మనసుకు కూడా ఆత్మవిశ్వాసం నాయకత్వం,స్నేహాలను పెంపొందించడం లో క్రీడలు సహాయ పడతాయని, అబ్బాయి, అమ్మాయి అని తేడా లేకుండా ఆడుకునే హక్కు అందరికీ ఉందని సూచించారు సౌజన్య మాట్లాడుతూ క్రీడలు ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు అయినా వ్యాయామ అవసరమనే ఆటలు శారీరక కార్యకలాపాల కొరకు మనం షెడ్యూల్ చేసుకోవాలని, పాఠశాల లేదా సంఘంలోనే కాకుండా ఇంటి వారందరితో ఆటల్లో పాల్గొనేలా చేయాలని గ్రూపులు ఏర్పాటు చేసుకొని, సాంప్రదాయ క్రీడలు ఆడాలని వివరించారు. అనంతరం కిషోర్ బాలికల చేత యోగాసనాలను చేయించి, గ్రామంలో ర్యాలీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు అంగన్వాడి కార్యకర్తలు నాగలక్ష్మి, సావిత్రి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# 9న 10,ఇంటర్ ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 10వ తరగతి,ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల విద్యార్థులకు అవార్డులు ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం 'షైనింగ్ స్టార్స్' పేరుతో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుండి అవార్డులకు ఎంపిక ఎంపిక రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9న జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం. 2024-25 విద్యా సంవత్సరానికి పది, ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది.అవార్డుల ఎంపికకు అర్హతలు అవార్డులు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అమరావతి వారు ఎంపిక చేస్తారు. అవార్డులో 20వేలు నగదు బహుమతి, మెడల్, అప్రిషియేషన్ సర్టిఫికెట్ ఇస్తారు.పదవ తరగతి: 500 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థులను.. ప్రతి మండలానికి 6 గురు (ఓసి-2, బిసి-2, ఎస్సి-1, ఎస్టి-1 బాల,బాలికలు )విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్మీడియట్: 830 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థులు..ప్రతి జిల్లా నుంచి 36 మందిని ఎంపిక చేస్తారు.

# శాఖా గ్రంథాలయంలో ముగిసిన విజ్ఞాన తరగతులు




**నర్సాపురం, మేజర్‌న్యూస్** :శాఖా గ్రంథాలయంలో వేసవి సెలవుల సందర్భంగా నిర్వహించిన "వేసవి విజ్ఞాన తరగతులు" శుక్రవారం ముగిశాయి. ఈ తరగతులు ఏప్రిల్ 28 నుండి కొనసాగాయి.

సుమారు 20 మంది రిసోర్స్ పర్సన్స్ వివిధ అంశాలలో పిల్లలకు శిక్షణ అందించారు. స్పోకెన్ ఇంగ్లీష్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్యాన్స్,యోగా, సైన్స్ ప్రాజెక్టులు, కథలు,స్కిట్స్,కంప్యూటర్ బేసిక్స్ వంటి విభాగాలలో శిక్షణను ఇచ్చారు.సుమారు 200 మంది పిల్లలు ముగింపు కార్యక్రమానికి హాజరై తాము నేర్చుకున్న ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర: వ్యాసరచనపోటీ, క్విజ్ పోటీ చిత్రలేఖనం పోటీల్లోనవ్యశ్రీ,లాస్య గౌరీ,వివేకానందప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. వివిధ పోటీల విజేతలకు,పాల్గొన్న విద్యార్థులు అందరికి ప్రశంసా పత్రాలు, బహుమతులు, గోల్డ్ మెడల్స్ పెద్దల అందించడం జరిగింది. ముగింపు సభకు శాస్త్రవేత్త సుబ్బారావు స్వాగతం పలుకగా, పండా త్రినాథ్ గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు సభకు అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథులుగా వైఎన్ కాలేజీ వైస్ ప్రెసిడెంట్ చినమిల్లి సత్యనారాయణ ఎంఈఓ పుష్ప రాజ్యం, హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. లైబ్రేరియన్ కుమారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలు, సెల్ఫోన్ వద్దు పుస్తకం ముద్దు అని స్కిట్ ను రిసోర్స్ పర్సన్ జీవన్ కుమార్ డైరెక్షన్ లో ప్రదర్శించి హాజరైన వారిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎన్.కాలేజీ ప్రిన్సిపాల్ కనకా రావు, గ్రంథాలయ కమిటీ సభ్యులు రెడ్డప్ప ధవేజీ, సుధీర్ మోహన్, బాబు శ్రీ,రాష్ట్ర ఉమెన్ కమిషన్ మాజీ సభ్యురాలు డా.రాజ్యలక్ష్మి, ఆత్మూరి రమ, వార్డు కౌన్సిలర్ తోట అరుణ కుమారి,వనిత, లయన్స్,రోటరీ క్లబ్ వారు, భరణి, ఉషా,స్వర్ణ లత,లాయర్ ఫణికర్, గెల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, సూర్యం బాబు, ప్రవీణ్, జీవన్, విక్టర్, ఆర్వి సుబ్బారావు గ్రంథాలయ పాఠకులు కులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్ కు అతిథులను సాలువ మెమెంటోలతో సత్కరించారు.గ్రేడ్ 1 లైబ్రేరియన్ కే జే ఎల్ ఎస్ కుమారి వందన సమర్పణ చేశారు.

# సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపాలి




**బుట్టాయ్యగూడెం,మేజర్‌న్యూస్** : సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని కె.వి.వి. శాస్త్రవేత్తలు డావి దీప్తి,డాక్టర్ ఏ దేవి వరప్రసాద్ రెడ్డిలు తెలిపారు. మండలంలోని విప్పలపాడు, తూర్పురేకులకుంట గ్రామంలో శుక్రవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మినుము,పెసర, వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా వి దీప్తి, డాక్టర్ ఏదేవి వరప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ ౖరైతులు భూసార పరీక్షలు చేయించుకోవాల న్నారు. రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను వినియోగించు కోవాలని ,కె.వి.కె గ్రామీణ యువతకి నిర్వహించే స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలనుసద్వినియోగం చేసుకో వాలని కోరారు. పశు గ్రాస రకాలు , పాల ఉత్పత్తి పెరగడానికి ,చేపల, కోళ్ల పెంపకంపై రైతులకు సూచనలు,సలహా ఇచ్చారుకొరోమండల్ ఫర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు దుర్గ ప్రసాద్, శ్రీకాంత్ మాట్లాడుతూ అయ్యి నానో యూరియా, నానో డిఎపి వాడకం,డ్రోన్ వినియాగం ఉపయోగాలు పై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిలపామ్ పరిశోధన సంస్థ ప్రతినిధులు డాక్టర్ మేరి రాణి వ్యవసాయ గ్రామ సహాయ అధికారి ఉదయ్ భాను అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కైకలూరు పంచాయతీ అవినీతి మయం

**- నిధులు స్వాధీనం చేయాలంటూ పాలకవర్గ సభ్యుల డిమాండ్**



**కైకలూరు,మేజర్‌న్యూస్** : నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కైకలూరు గ్రామ పంచాయతీలో గత నాలుగేళ్లలో రూ 8 కోట్లు అవినీతి జరిగిందని జిల్లా అధికారులు గుర్తించినట్లు పాలకవర్గ సభ్యులు మేడూరి నాంచారయ్య, కె.వి.ఎన్.ఎం నాయుడులు తెలిపారు. శుక్రవారం కైకలూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పాలకవర్గ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీలో జరిగిన అవినీతి గురించి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి నిదులుస్తుంటే నిధులు లేవని చెప్పడమే కాకుండా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు డైవర్ట్ చేశారని చెప్పడం హాస్యస్పదంగా మారింది.తాము పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఈరోజు వరకు తాము ఒక రోడ్డు కూడా వేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక పంచాయతీలో సాధారణంగా ఒకలక్ష లేదారెండు లక్షల అవినీతి జరుగుతుందని ఇలా కోట్లలో అవినీతి జరిగిన సంఘటన కైకలూరులోనే ఉందని అన్నారు. గత నాలుగు నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని,పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లింపు సత్వరమే చేయాలని లేనియెడల పాలకువర్గ సభ్యులు అందరూ పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లింపు కోసం ఆమరణ నిరాహారదీక్ష కూడా చేస్తామన్నారు. పౌర పత్రం ఏర్పాటు చేయాలని కార్యదర్శి అడిగినట్లు తెలిపారు. మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఈ అవినీతిపై స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా కైకలూరు గ్రామపంచాయతీలో జరిగిన ఎనిమిది కోట్ల రూపాయలు రికవరీ చేసి పంచాయతీకి జమ చేసేలాగా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ఈ అవినీతిపై అందరూ మద్దతు తెలపాలన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు మంచి కంటి శ్రీనివాసరావు, బిరుదు గడ్డ రాజమణి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి : పెరికె ఫౌండేషన్




**ఏలూరు,మేజర్ న్యూస్** : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెరికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని చెట్లు మనలను బతికిస్తాయని పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు పిలుపునిచ్చారు.స్థానిక లంకపేటలో మొక్కలు పంపిణీ జరిగిందని,నాటడం జరిగిందని తెలిపారు అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బిల్డింగ్ నందు మొక్కలు నాటారు ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెరికె వరప్రసాద రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ ని నిర్మోంచాలని కాలుష్యాన్ని నిరంతరంచాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు అనంతరం రెడ్ క్రాస్ స్టాప్‌కు జ్యూట్ బ్యాగ్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ద్వారా జోన్స్ పిన్ని జోన్స్ పెరికె దీన గ్లాడి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయము పోలసానిపల్లి
## భీమడోలు మండలం, ఏలూరు జిల్లా

05 30. 18/2025 2. 10.02.2025

## టెండర్ నోటీసు

భీమడోలు మండలం పోలసానిపల్లి గ్రామ పంచాయితీకి సంబందించి ది. 05.02.2025 వ తేదీన ఉదయం 11.00 గం,,లకు పోలసానిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంనందు ఈ క్రింది తెలిపిన టెండర్ పోస్టులలో పనిచేయుటకు ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు పని చేయుటకు టెండర్లు పిలవబడుచున్నవి. ఆశక్తి కలవారు టెండర్లు దాఖలు చేయదలచిన వారు కార్యదర్శి వారి సమక్షంలో ఉదయం 10.30గం,, నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 12.30 గం,, లకు పంచాయితీకార్యదర్శి వారిచే టెండర్లు తెరువబడునని తెలియపరచుచున్నాను.

| వరుస నెం | పోస్టు వివరము | సంఖ్య | కాలపరిమితి |
|---|---|---|---|
| 01. | పారిశుధ్య పనులు (స్వీపర్లు) | 05 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు |
| 02. | మంచినీటి పనుల నిర్వహణ | 03 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు |
| 03. | ఎలక్ట్రిషియన్. | 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు |
| 04. | పారిశుధ్య పనుల నిర్వహణ మేస్త్రి | 01 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు |

**షరతులు:-** గ్రామ పంచాయితీ వారు పిలువబడిన టెండరు దారులకు ఈ తెలిపిన షరతులతో కూడిన ధరఖాస్తులను మాత్రమే ఆమోదించి వారి సేవలు వినియోగించుకొనబడును.

1. పంచాయితీ వారికి ఎటువంటి పన్నుల బకాయిలు ఉండరాదు మరియు గ్రామ వాసులై ఉండాలి.
2. టెండరు దారులపై సివిల్, క్రిమినల్ కేసులు మరియు నేర చరిత్ర ఉండరాదు.
3. టెండరు దారులపై సత్ప్రవర్తన కలిగిన క్యారెక్టర్ కలిగి ఉండాలి.
4. టెండర్‌దారులపై ఎటువంటి చెడ్డ కార్యాక్రమాలలోనూ రాజకీయ వ్యవహారములలోనూ ఏపార్టీ తరుపున కార్యకర్తలు గాను ఉందువారు అర్హులు కారు.
5. టెండరుదారులు కనుదృష్టి, ఆరోగ్యకరమైన ఉల్లాసం, ఆసక్తి కలిగి ఉండాలి.
6. పంచాయితీ నిధులను బట్టి జీత భత్యములు ఇవ్వడం జరుగును సక్రమంగా విధులకు హాజరై రోజువారి అప్పగించిన పనిని సక్రమంగా నిర్వహించవలెను.
7. పంచాయితీ వారి అనుమతి లేకుండా గైర్హాజరైనసక్రమంగా విధులకు హాజరుకాని వారు అర్హులు కారు.
8. టెండరు దారులు పంచాయితీ వారి నియమ నిబందనల ప్రకారం పంచాయితీ వారికి సక్రమంగా విధులను నిర్వహించడానికి 100/- ఒప్పంద పత్రము సమర్పించవలెను.
9. టెండరు దారులు పైన తెలిపిన షరతులతో కూడిన టెండరు ధరఖాస్తులు దాఖలు చేయవలెను.
10. టెండరు దారులు వారి యొక్క కుటుంబ సభ్యులు ఎవరైనా గవర్నమెంట్ ఉద్యోగం అవుట్ సోర్స్ చేస్తున్నవారు యొక్క టెండర్లు వేయుటకు (అనర్హులు) అర్హులు కారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ పరీక్షలు

**– పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. శుక్రవారం ఏలూరు వట్లూరులోని సిద్ధార్థ సి బి ఎస్ ఈ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను, పరీక్షల నిర్వహణతీరును ఆమె పరిశీలించారు. జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 30 వరకు నిర్వహించనున్న డిఎస్సీ పరీక్షల నిర్వహణకు మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఒక షిఫ్టులో, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్ లైన్ ద్వారా నిర్వహించే ఈ పరీక్షలకు 17 వేల 584 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు, 163-బి సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం 9030723444,9505644555 ఫోన్ నెంబర్లతో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత అభ్యర్థులంతా సమయంలోగానే వారికి నిర్దేశించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పేరుతో వెన్నుపోటు



**– ముదునూరిపై మండిపడ్డ జనసైనికులు**

**నరసాపురం, మేజర్ న్యూస్** : నరసాపురాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు, ఆ దిశగా చర్యలు చేపట్టకపోగా, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేశారు అని జనసేన నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వసంతరావు, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మారాజు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వలవల నాని మీడియాతో మాట్లాడారు. జిల్లా కేంద్రాన్ని భీమవారానికి తరలించడంలో ప్రసాదరాజు పాత్ర లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులు వైసీపీ నేతలకు కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఫిషింగ్ హార్బర్, ఇందిరమ్మ కాలనీలు, ఆక్వా యూనివర్సిటీలు, వశిష్ట వారధి లాంటి పలు పథకాల కోసం శంకుస్థాపన చేసిన ముదునూరి ప్రసాద్ రాజు ఐదేళ్ల కాలంలో వాటిని ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకర్ అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొంటూ, ముదునూరి చేస్తున్న అసత్య ఆరోపణలు, చౌకబారు విమర్శలు తగవని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, బందేల రవీంద్ర, గంట కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు, భారతి సురేష్ పోలిశెట్టి సాంబ వల్లభరెడ్డి రామకోటి కొల్లు జయరాజు ఇంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు





**– నూతన వస్త్రాలు సమర్పించిన మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు,మేజర్ న్యూస్** : నూజివీడు మండలం కొన్నం గుంట గ్రామములో నూతనసంగా నిర్మించిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ సందర్బంగా రాముల వారిని దర్శించుకొని రాముల వారికి ప్రత్యేక పూజలు చేసిన, రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి,మొదటిగా గ్రామ పెద్దలు భక్తులు,చిన్నారులు,వేద పండితులు, భాజా భజంత్రీలు, మేళ,తాళాలతో మంత్రికి ఘన స్వాగతం పలికిన పెద్దలుఅనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముల వారికి మొక్కు చెల్లించిన అనంతరం భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ శ్రీ రాముని దయతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు,రాముల వారిఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి పార్ధసారధి అన్నారు.రాముల వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలనిరామునికి ప్రార్థించాన న్నారు, గ్రామాన్ని మరింతఅభివృద్ధి చేసేబాధ్యత నాది అన్నారు,వచ్చే ఏడాది రాముని వారి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రాముల వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, అర్హులైన అందరికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యత నాది అన్నారు,రాష్ట్ర సమగ్రాభివృద్ధికి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కూటమి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,భక్తులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఒకరి మృతి : రూ.8 లక్షల సాయం

**– కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం రూరల్ మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన రాపాక అచ్చయ్యబాబు అనే వ్యక్తి విద్యుత్ ఘాతంతో ఇటీవల మృతి చెందాడు. కాగా అచ్చయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బొలిశెట్టి రాజేష్,తోట రాజా మిత్ర బృందం,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ. 8లక్షల రూపాయల నగదును అచ్చయ్య బాబు కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని,ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి పురపాలక సంఘంలో ఉపాధి కల్పిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట రాజా,కాళ్ల గోపికృష్ణ,కోట శ్రీరామ్, సోమా శంకర్రావు, రామకురి గణేష్,ఎం కిరణ్, సోమా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బాలిక అంతిమ యాత్రకు రూ.5 వేల సాయం

**– వితరణ చేసిన డాక్టర్ అంబుల మనోజ్, వైష్ణవి**



**ముదినేపల్లి, మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తి తో పేద ప్రజలకు ఆర్థిక సేవ చేస్తున్నానన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి. శుక్రవారం సాయంత్రం ముదినేపల్లి మండలం పేరూరు గ్రామంలో నిరుపేద వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన గౌరెపాటి వెంకన్న కుమార్తె 11 సంవత్సరాల వయసు గల గౌరెపాటి మౌనిక ఊపిరితిత్తుల క్యాన్సర్ తో మరణించిందన్న విషాద సమాచారం తెలిసిన అమరావతి అంబాసిడర్ అంబుల వైష్ణవి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన తండ్రి, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మనోజ్ ద్వారా అంతిమ యాత్ర ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. డాక్టర్ మనోజ్ వారి కుటుంబాన్ని ఓదార్చారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

**– తగలబడ్డ లారీ తక్షణం స్పందించిన అగ్నిమాపక సిబ్బంది**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తాడేపల్లిగూడెం ఎస్వీఆర్ సర్కిల్ సమీపంలో ఆయిల్ ట్యాంకర్ లారీ విద్యుత్ గాదానికి గురైంది. వెంటనే మంటలు చెలరేకడం స్థానికులను కలవరానికి గురిచేసింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం 32 33 వార్డులో సమీపంలో ఉన్న గోగులమ్మ ఆలయంలో ఒక వైపు జాతర జరుగుతుండగా ప్రధాన రహదారిపై ఆయిల్ ట్యాంకర్ లారీ హై టెన్షన్ వైర్లకు తగిలి ఒకసారి అగ్ని మంటలు చెలరేగాయి. పరిస్థితిని గమనించిన లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడ నిలిపివేసి దూకి ప్రాణాలు రక్షించుకున్నాడు. అగ్నికి ఆహుతి అవుతున్న లారీని చూసిన స్థానికులు స్థానిక ఫైర్ ఆఫీసర్ కు ఫైర్ స్టేషన్ను సమాచారం ఇచ్చిన స్పందించ లేనట్లు తెలియజేశారు. స్థానికులు ఇళ్ల నుండి బయటకు వచ్చి దూరంగా వెళ్లినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలతో వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పడంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. జాతర హడావిడిలో ఉన్న ప్రజలు స్థానికులు భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# దివ్యాంగులకు అండగా నిలిచిన ఎంపీ పుట్టా మహేష్




**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుక్కనూరు మండలానికి చెందిన 30 మంది దివ్యాంగులు వైకల్యం నిర్ధారణ పరీక్షల నిమిత్తం ఆన్లైన్ సదరంలో స్లాట్ బుక్ చేసుకోగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి స్లిప్పులు జారీ అయ్యాయి. అయితే ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైకల్యం పరీక్షలకు జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు సుమారు 150 కిలోమీటర్ల దూరభారం నుంచి వచ్చిన దివ్యాంగులు దిక్కుతోచని స్థితిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయాన్ని సంప్రదించారు. తక్షణం స్పందించిన ఎంపీ కార్యాలయం ప్రతినిధులు సదరం శిబిరానికి వెళ్లి దివ్యాంగులకు తక్షణం పరీక్షలు నిర్వహించేలా అధికారులతో మాట్లాడి మండు వేసవిలో దివ్యాంగులు జంగారెడ్డిగూడెం వెళ్లకుండా ఏలూరులోని వైకల్యం నిర్ధారణ పరీక్షలు చేయించారు. వైకల్యం నిర్ధారణ పరీక్షల అనంతరం తమ స్వగ్రామాలకు దివ్యాంగులు తిరుగు ప్రయాణం కాగా భోజనం సమయం కావడంతో ఎంపీ అదేశాలతో కార్యాలయం ప్రతినిధులు భోజనం వసతి కల్పించారు.మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన తమను అక్కున చేర్చుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**- సంతకం పెట్టి సమావేశంలో లేని సెరికల్చర్ సిబ్బంది**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్** : మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో ఏ అంశంపై సీరియస్ గా మాట్లాడిన దాఖలాలు లేవు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ కారం రమణ అధ్యక్షత వహించారు. తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ ఏజెన్సీ సర్టిఫికెట్లు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ దుకాణాలు ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు తెరిచే ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో గంజాయిపై ప్రత్యేక దృష్టి పెట్టి అరికట్టాలని ఎంపీటీసీ గుగ్గులతో మోహన్ రావు సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. తల్లిదండ్రులు పిల్లల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్సై ఉమామహేశ్వర రావు తెలిపారు. ఎస్సీ ఎస్ టి లకు ఉన్నతిలోన్లు రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచడం జరిగిందని వెలుగు ఏపీఎం పద్మావతి తెలిపారు.లోనింగ్ పద్ధతి మారిపోయిందని వార్షిక సూక్ష్మ ప్రణాళికగా మార్చడం జరిగిందన్నారు. అలాగే స్త్రీ నిధి రుణాలు మండలానికి మంజూరైనట్లు చెప్పారు. మండలంలో కొత్త మంచినీటి ట్యాంకుల నిర్మాణం పూర్తయ్యాయని వాటికి విద్యుత్ కనెక్షన్లకు సర్పంచులు దరఖాస్తు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ తెలియజేశారు. రాబోయే వర్షాకాలం సీజన్లో క్లోరినేషన్ చేసే విధంగా ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలన్నారు. సెరికల్చర్ డిపార్ట్మెంట్ ని పిలవగా సెరికల్చర్ సిబ్బంది మినిట్ పుస్తకంలో సంతకం ఉంది కానీ సమావేశంలో లేరని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే సమావేశానికి ఎక్సైజ్ శాఖను కూడా హాజరయ్యేలా చూడాలని ప్రజా ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో మాటలు ఎక్కువ సమస్యలు పరిష్కారం తక్కువగా ఉంది. ఈ సమావేశంలో సర్పంచ్ ఉయికే బుజ్జి, కోర్స వెంకటేశ్వరరావు, తెల్ల వెంకాయమ్మ, ఈఓపిఆర్ డి శ్రీనివాస్, ఎంఈఓ తెల్లం బాబురావు తదితరులు ఉన్నారు.

# టి.నరసాపురం పంచాయతీకి ఏమైంది?

**పేరుకు మాత్రమే మండల కేంద్రం**


**తీరని మంచినీటి సమస్య?**

**అరకొరగా రోడ్ల పనులు !**



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్** : మండల కేంద్రమైన టి.నర్సాపురంలో అనేక సమస్యలతో పాటుముఖ్యంగా త్రాగు నీటి సమస్య గత కొద్ది రోజులుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. మంచినీటి సన్నటి ఇసుక రజను రావటం, ప్రజలు ఆందోళన చెంది అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటం, వారు చూసి చూడ నట్టు ఉండటం జరిగిపోతోంది. మండల కేంద్రంలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య కొన్ని సంవత్సరాలుగా వేధిస్తుంది.చెప్పుకోవ ఎంతమంది మండల అభివృద్ధి అధికారులు వచ్చినా,ఎన్ని పార్టీ లు అధికారం లో కొచ్చినా ఈ మండలాన్ని పట్టించుకునే నాధుడు లేరని చెప్పుకోవచ్చు. బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం రోడ్డు వరకు డ్రైనేజీ మెట్టగూడెం రామాలయం వద్దనుండి మెట్టగూడెం ఊరి చివర వరకు కాలనీ వరకు నిర్మించాలని పలువురు కోరుతున్నప్పటికీ, ఈ విషయం పట్టించుకునే వారు లేరు. అదేవిధంగా మండలంలో 15 పంచాయతీల్లోనూ సిసి రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికీ 8 శాతం పూర్తి అయినవి అని బహిరంగంగా చెబుతారు. కానీ ఈ పంచాయతీలో మాత్రం కొన్ని మాత్రం ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. కేవలం సిసి రోడ్లకు పూర్తవ్వాలి అంటే కాంట్రాక్టర్ దగ్గర నుంచి ఖద్దర్ చొక్కాల వారికి ముడుపులు అందలేదని బహిరంగంగానే వినిపిస్తుంది.ఇప్పటికీ శంకుస్థాపన చేసి సుమారు 180 రోజులు కావస్తున్నా రోడ్డు వ్యవస్థ అలాగే ఉండిపోయింది. ఈ పంచాయతీలో రెండు వర్కులకు గాను సుమారు 15 రోడ్లకు 70 లక్షల రూపాయలు నూతనంగా సిసి రోడ్డు నిర్మించామని, వచ్చిన కేవలం కమిషన్ కోసమే ఆగిపోయింది అనే మాట బహిరంగంగానే వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి , అవసరమైన మంచినీటి సమస్య పరిష్కారానికి సత్వరమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## గేదెలను కడుగుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి



**పెదవేగి,మేజర్ న్యూస్:** నీటి గుంటలో గేదెలను కడుగుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. పెదవేగి మండలం వీరంపాలెం గ్రామానికి చెందిన పరస సత్యనారాయణ (34) పాల వ్యాపారం చేస్తూ ఉంటాడు. శుక్రవారం సాయంత్రం ఇంటికి సమీపంలో ఉన్న క్వారీ కుంటలో గేదలను కడుగుతుండగా హఠాత్తుగా గుంటలో ఉన్న నీటిలో మునగడంతో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధులకు బియ్యం అందించిన ఆర్డీవో రాజు



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే చౌక దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని అందించాలని ఆర్డిఓ దాసిరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో అనారోగ్యానికి గురై మంచంపై ఉన్న పలువురికి బియ్యం, ఇతర సరుకులను ఆయన అందించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ షాపులు నిర్దేశించిన సమయాలలో తప్పనిసరిగా పనిచేయాలని అన్నారు. డివిజన్లోని అందరూ డీలర్లు నిబంధనలు పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పల్లకిలో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** యలమంచిలి మండలంలోని కొంతేరు గ్రామంలో శ్రీకుంతీ లక్ష్మీ నరసింహస్వామికి శుక్రవారం దాతలు రూ.60 వేలు విలువైన పల్లకీ బహుకరించారు. గ్రామానికి చెందిన నిమ్మకాయల రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు నిమ్మకాయల వెంకట దుర్గా ప్రసాద్,నాగ మల్లేశ్వరరావు మనుమ మనవలు రామస్వామి,నాగార్జున కలసి బస్తర్ టేకుతో ఈ పల్లకీ తయారు చేయించారు. పల్లకీకి ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా దాతలకు కార్యనిర్వహణాధికారి మామిడిశెట్టి వీర వెంకట శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ మల్లుల రవికుమార్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డాల సత్యనారాయణ, మంచెం పుల్లారావు, అందే వీర రాఘవులు, వర్ధినీడి మణికంఠ, తోలేటి భీమేశ్వరరావు, మంచెం సుబ్బారావు, మంచెం సత్యనారాయణ, బేరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు




**ఏలూరు,మేజర్ న్యూస్** ఏలూరు బాలల గ్రంధాలయం నందు శుక్రవారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం,వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు ఎం.శేఖర్ బాబు జిల్లా గ్రంధాల సంస్థ కార్యదర్శి, గుడిపాటి నరసింహారావు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి, బాలల గ్రంథాలయం అభివృద్ధి కమిటీ బహుమతి,సర్టిఫికెట్స్ ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లాగ్రంథాల సంస్థ కార్యదర్శి ఎం .శేఖర్ బాబు విద్యార్థులు ఉద్దేశిస్తూ ఈ వేసవి సెలవు కాలాన్ని వినోదాత్మకంగా విజ్ఞానాన్ని అందించుటకు దాదాపు 35 రోజులు వేసవి శిబిరాల నిర్వహిచడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ సభ్యులు వి.కొండలరావు,ఎం, పద్మనాభరావు, ఎం.చాముండేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది మనిపురి శోభ,ఎం.కీర్తి,పాఠకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛాంబర్స్ జూనియర్ కళాశాల విద్యార్థికి ప్రతిభ అవార్డు



పాలకొల్లు, మేజర్ న్యూస్ : కె.వి.ఎమ్. ఛాంబర్స్ జూనియర్ కళాశాల లో ఎం. ఈ. సి. గ్రూప్ లో చదివిన ఐ. లక్ష్మణ్ వర్షిత్ 2023-25 విద్యా సంవత్సరంలో పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి 1000 మార్కులకు గాను 966 మార్కులు సంపాదించి స్టేట్ లో 4వ ర్యాంకు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డు కు ఎంపికయ్యాడు. ఈసందర్భంగా కళాశాల ఛైర్మన్ కె.వి.ఆర్ .నరసింహారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు అతితక్కువ ఫీజులతో, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక సంస్థ ఛాంబర్స్ జూనియర్ కళాశాల అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కె.వి.ఆర్. నరసింహారావు, సెక్రెటరీ ,కరస్పాండెంట్ కె.సీతారామరాజు ,ట్రెజరర్ శ్రీ ఆర్. ప్రవీణ్ భాను,అకడమిక్ అడ్వైజర్లు డా.ఐ.బి.ఎస్. మూర్తి, శ్రీ ఎన్.సీతారామారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.వి. నరసింహారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా డి వేంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి లక్ష్మణ్ వర్షిత్ ను అభినందించారు.

# షైనింగ్ స్టార్‌గా దయాల ప్రణీత



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ పురస్కారములకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు( 593/600 )పొందిన శ్రీ చైతన్య స్కూల్ నూజివీడు బ్రాంచ్‌కి చెందిన విద్యార్థి దయాల ప్రణీత ( డి /ఆఫ్ దయాల రాజశేఖర్) ఎంపికయ్యారు. ఈ పురస్కారములకు ఎంపికైన విద్యార్థి దయాల ప్రణీత ను ప్రిన్సిపల్ ఎస్ రామ్మోహన్, డీన్ ఎస్ .దుర్గాబాబు ఇతర అధ్యాపకులు తదితరులు అభినందించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనఖీ చేసిన వైద్య శాఖ అధికారి



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: ఎల్బీచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంసాలి బేతపూడి ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్‌కి గీతాబాయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఏఎన్ఎం, ఎం ఎల్ పి హెచ్ లను అడిగి పలు వివరాలను సేకరించారు. గ్రామ పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యల గురించి వివరించారు. ప్రజలకు సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీచర్ల పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వీరాంజనేయులుకు

**– గన్ని శుభాకాంక్షలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు,మేజర్ న్యూస్ : ఆప్కాబ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ కార్యాలయంలో శుక్రవారం ఆప్కాబ్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన గన్ని వీరాంజనేయులుకు ఎంపీ స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. ఢిల్లీలో పామాయిల్ రైతులకు సంబంధించి అత్యవసర సమావేశం ఉండటం వల్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ గన్ని కి తెలిపారు. ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ తెలిపారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విషయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన గన్ని వీరాంజనేయులుకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి యువనేత నారా లోకేష్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యతో ఉన్నత శిఖరాలు అందుకోవచ్చు : ఎంపిడిఓ



భీమడోలు,మేజర్ న్యూస్ : విద్యతో ఉన్నత శిఖరాలను అందుకోవచ్చునని, విద్యార్థులు ఈ మేరకు తమ వంతు కృషి చేయాలని,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. శాఖా గ్రంథాలయం, గ్రంథ పాలకులు కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత 40 రోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారంతో ముగిసాయి. గ్రంథ పాలకులకు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్ కార్యక్రమాలు విజయవంతం కావడంలో తమ వంతు సహకారాన్ని అందజేశారు. ప్రతిరోజు వివిధ శాఖలకు చెందిన అధికారులు,ప్రముఖులు కార్యక్రమాలలో పాల్గొని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులకు పలు అంశాలలో అవగాహన కల్పించారు. తాము స్వయం కృషితో,విద్య ఆధారంగా ఉన్నత స్థాయిలకు చేరుకున్న తీరు , తెన్నులను వివరించారు. ఇదే క్రమంలో విద్యార్థులు నిర్వాహకులు నిర్వహించిన ఆటలు,సంస్కృతిక పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ముగింపు కార్యక్రమం సందర్భంగా వీరందరికీ గ్రంథ పాలకులు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, విద్యార్థులు తమకు అనువైన సమయాలలో గ్రంథాలయాలను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి , విజ్ఞానవంతులుగా కావాలని కోరారు.

### 9వ తేదీన కొల్లేరులో పర్యటించనున్న సీఈసీ కమిటీ

కైకలూరు,మేజర్ న్యూస్: కొల్లేరులో పర్యటించనున్న సిఈసి కమిటీ దృష్టికి తీసుకు వెళ్ళవలసిన సమస్యలపై ఈనెల తొమ్మిదవ తేదీన సోమవారం కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్‌లో సిఇసి కమిటీకి అందించవలసిన విషయలను చర్చించేందుకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేపల రైతులు సంఘం అధ్యక్షులు తాడినాడ బాబు ఒక ప్రకటనలో తెలిపారు, కొల్లేరు ప్రజల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తారు. కమిటీ దృష్టికి కొల్లేరు గ్రామాలకు సంబంధించిన సమస్యలను ఇతర అంశాలను వ్రాతపూర్వకంగా ఆయా గ్రామాల ప్రజలు తీసుకురావాలి గ్రామాల జనాభా ,విస్తీర్ణము ,కొల్లేరుకు సంబంధించిన అంశాలతో హాజరు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. రైతులు ఈ సమాచారంతో హాజరు కావాలి కోరారు.

## కిశోరి వికాసం వేసవి ప్రత్యేక శిబిరం సేవలు వినియోగించుకోవాలి



భీమడోలు,మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ గ్రామస్థాయిలో యుక్త వయస్సులైన బాలికల కోసం కిశోరి వికాసం- 2.0 పేర నిర్వహిస్తున్న వేసవి ప్రత్యేక శిబిరం సేవలను వినియోగించుకోవాలని, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి శారద కోరారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీ వరకు వేసవి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల పోటీలు అంశాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్టు పరిధిలోని భీమడోలు సెక్టార్ కి చెందిన అర్జావారిగూడెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొనగా, అతిథిగా భీమడోలు ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఓ. షహనాజ్ బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అతిథులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలు శాఖల బృంద అధికారులు వివిధ అంశాలపై యుక్త వయస్సులైన బాలికలకు అవగాహన కల్పించారు.

# ఆప్కాబ్ చైర్మన్ గన్నికి శుభాకాంక్షలు

**– హాజరైన ఎమ్మెల్యే మద్దిపాటి, పలువు టిడిపి నేతలు**



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: కృష్ణా జిల్లా గన్నవరంలో ఏబి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఉదయం ఆప్కాబ్,కోపరేటివ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఉంగుటూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు ప్రమాణ స్వీకారోత్సవానికి,రాష్ట్ర వ్యవసాయ శాఖ,సహకార పాడి పరిశ్రమల శాఖ మంత్రి అచ్చం నాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రజా ప్రతినిధులు టిడిపి ముఖ్య నాయకులతో కలిసి హాజరై వారికి పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువ తో సత్కరించి చిన్న వెంకన్న ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,మాజీ ఎంపీపీ ఏపూరిదాలయ్య,మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,సీనియర్ నాయకులు బొబ్బ రాము,నాదెళ్ల వేణు,నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి,ఎఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న జిల్లా అంతటా యోగాంధ్ర పై ర్యాలీలు

– పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి
– అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లావ్యాప్తంగా ఈనెల 9వ తేదీన యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈనెల 9వ తేదీన జిల్లాలోని ప్రతీ గ్రామం, మండల కేంద్రంలో, పట్టణాలు, నగరాలలో భారీ ర్యాలీ లు నిర్వహించాలన్నారు. యోగా సాధనపై ఆసక్తి కలిగిన ప్రజలను యోగా యాప్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని,యాప్‌లో నమోదైనవారికి శిక్షకుల ద్వారా యోగా సాధనలో శిక్షణ అందించాలన్నారు. ర్యాలీలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, యోగా సాధనతో కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలు తెలియజేసి, ప్రతీ ఒక్కరూ యోగ శిక్షణ తీసుకుని, ఇంటివద్ద సాధన చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా,ర్యాలీలను ఉదయం 7 గంటలకు నిర్వహించాలని,ర్యాలీలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, వంటివి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# భూ పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు



– సిపిఐ ఏరియా సమితి కార్యదర్శి హేమ శంకర్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి కార్యక్రమం ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగినది.చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు,ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించిన పోరాట యోధుడు,భారత కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘకాల కార్యదర్శిగా, దున్నేవాడికే భూమి కావాలని పిలుపునిచ్చి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి, చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి భూ పోరాటాలను నిర్వహించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు.సిపిఐ సీనియర్ నాయకులు ఏఐటీయూసీ ఏలూరు నగర అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఎంతో సాధారణ జీవితాన్ని గడిపి ఎందరికో ఆదర్శంగా నిలిచిన చంద్రబాబు తన యావత్తు ఆస్తిని ప్రజలకు పంచిపెట్టి కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా తన నిజాయితీని నిరూపించుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు చల్లపల్లిలోని ఒక జమీందారు కుటుంబంలో జన్మించి బెనారస్ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి, మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేసి కమ్యూనిస్టుగా మారిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ,1వ డివిజన్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, 16 డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి,29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మి ,భవాని, పాల రామకృష్ణ, షేక్ జుల్ఫీ,ఎర్ర వెంకటేశ్వరరావు, ఏరియా సమితి సభ్యులు ఉప్పులూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు

– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరిక



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా ధృవీకరించని, నిరాధారమైన ఆరోపణలను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. నిరాధారమైన ఆరోపణలను వ్యాప్తి చేసే వ్యక్తులుగాని, మీడియా ప్రతినిధులు,ఇతర సమూహాలు ఎవరైనా గాని చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు.

ఒక వార్తను గాని, విషయాన్నీ గాని ప్రసారం చేసే సమయంలో జర్నలిజంలో ప్రాధమిక సూత్రమైన స్పష్టమైన, నిర్ధారించబడిన,ధృవీకరించబడిన సమాచారాన్ని ముందుగా కలిగి ఉండాలని, అటువంటి సమాచారాన్ని ప్రసారం చేసే,వ్యాప్తి చేసే సమయంలో సంబంధిత వ్యక్తులు, వ్యవస్థల నుండి వివరణ తీసుకోవలసి ఉంటుందన్నారు.

వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో ఆధారం లేని సమాచారంతో నిరాధారమైన వార్తలను, విషయాలను ప్రసారం, వ్యాప్తి చేయడం మూలంగా ప్రజా, వృత్తిపరమైన వర్గాలలో వారి ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని, దీని కారణంగా వారు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కుంటారన్నారు.ఎవరిదైనా ప్రతిష్టను దెబ్బ తీయడానికి ప్రయత్నించడంలో భాగంగా ఎవరైనా ధృవీకరణ కాని, నిరాధారమైన ఆరోపణలు ప్రసారం చేయడం, వ్యాప్తి చేయడం చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు.

## 9 వరకు విద్యుత్ సరఫరా క్రమబద్దీకరణ

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు 220/132/33 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు నిమిత్తం ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించినట్లు ఏలూరు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ తెలిపారు. మరమ్మత్తుల్లో భాగంగా హై వోల్టేజ్ ,వోల్టేజ్ సర్క్యూట్ బ్రేకర్లు పాతవాటి స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కనుక 220 కె.వి.భీమడోలు సబ్‌స్టేషన్ పరిధిలో 160 ఎం.వి.ఎ. ట్రాన్స్ఫారం ద్వారా భీమడోలు ద్వారకా తిరుమల మండలాల్లో గల వ్యవసాయ విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించామన్నారు.

ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు భీమడోలు మండలంలో ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,ద్వారకాతిరుమల మండలంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

## వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు ఉపయోగం : జేసి



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా జాయింట్ కలెక్టర టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం శాఖా గ్రంథాలయం నందు గత 40 రోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించే కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు టి.వి, సెల్ ఫోన్లు తో సమయాన్ని వృథా చేయకుండా, విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన తరగతులు ఎంతో ఉపకరిస్తాయని, నేను కడపలో బాల్యంలో చదువుకునే రోజులలో గ్రంథాలయాలకు వెళ్లే వాడిని అని పుస్తకాలు, న్యూస్ పేపర్ చదివే వాడిని అన్నారు. ఈ శిక్షణ తరగతులను సమర్థవంతంగా 40 రోజులపాటు నిర్వహించిన గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు,వేసవి విజ్ఞాన తరగతుల కన్వీనర్ అల్లు శ్రీనివాసులను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఎస్.కె స్టేషనరీ అధినేత సురేష్ జైన్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు. కోచింగ్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన మహమ్మద్ సరోజినీ, డాన్స్ మాస్టర్ శ్యామ్ లను జాయింట్ కలెక్టర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాస్, మానవత సంస్థ కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, రాజేష్ జైన్, ఇందుకూరి శివాజీ వర్మ, వి.సోమరాజు, గ్రంథాలయ సిబ్బంది , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివారు గ్రామాలకు కూడా
# శుద్ధమైన నీరు

– క్లోరినేషన్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శివారు ప్రాంతాలకు కూడా శుద్ధమైన మంచినీటిని అందిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. రాయలం గ్రామంలో నూతనంగా నిర్మించిన క్లోరినేషన్ ప్లాంట్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు.

పిడబ్ల్యూఎస్ స్కీం 2 కింద సుమారు రూ.6 లక్షల వ్యయంతో రాష్ట్రంలోనే మొదటి క్లోరినేషన్ ప్లాంట్‌ను రాయలంలో ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. మొదటి విడతగా భీమవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోను ఈ క్లోరినేషన్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని అన్నారు. మోడరన్ నియోజకవర్గంగా భీమవరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో రాయలం గ్రామస్థులు, కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.